డిసెంబర్ 26, 2002

నిర్దేశం సం. డిబిఒడి. డిఐఆర్. బిసి 53/13.10.00/2002-03

వాణిజ్య బ్యాంకులన్నింటికీ
(ఆర్ఆర్బిలు, ఎల్ఏబి లు తప్ప)

మహాశయా,

## సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో కనీస నిల్వ

సేవింగ్స్ బ్యాంకు ఖాతాలలో నిర్వహించవలసిన కనీస నిల్వకు సంబంధించి భారత రిజర్వు బ్యాంకు ఎలాంటి మార్గదర్శక సూత్రాలను జారీ చేయలేదు. అలాంటి ఖాతాల నిర్వహణకూ, సర్వీసింగ్ వాటి సేవలకూ అయ్యే వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని, నిర్వహించవలసిన కనీస నిల్వను బ్యాంకులు నిర్ణయిస్తూ, కనీస నిల్వను నిర్వహించకపోయినట్లయితే నిర్దిష్టమైన ఛార్జీలను కూడా విధిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో ఒకేరకమైన దృక్పథం లేదు.

2. ఖాతాలు తెరిచే సమయంలో కనీస నిల్వ అవసరాన్ని గురించి బ్యాంకులు ఖాతాదారులకు తెలియజేయడం లేదనీ కనీస నిల్వను నిర్వహించకపోతే ఛార్జీలు విధించడం వంటి సమస్యలను ప్రధానంగా వ్యక్తం చేయడం లేదనీ మా దృష్టికి వచ్చింది. కనీస నిల్వ అవసరంలో ఏదయినా మార్పు గురించి కూడా బ్యాంకులు తమ ఖాతాదారులకు తెలియజేయడం లేదు.

3. ఈ విషయాన్ని మేము సమీక్షించడం జరిగింది. ఇకమీదట బ్యాంకులు, పారదర్శకమైనరీతిలో ఖాతా తెరిచే సమయంలోనే కనీస నిల్వ అవసరాన్ని గురించి ఖాతాదారులకు తెలియజేయాలని సూచించడమైంది. ఈ విషయంలో ఏవయిన తదనంతర మార్పులు ఉన్న వాటిని కూడా ఖాతాదారులకు తెలపాలి. సమాచారాన్ని ఖాతాదారులకు ఏవిధంగా అందజేయాలో బ్యాంకులే నిర్ణయించుకోవచ్చు.

4. ఈ లేఖ ముట్టిన విషయం తెలియజేయాలి.

మీ విధేయుడు

(ఆర్.సి.అగర్వాల్)

జనరల్ మేనేజర్